
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సంగారెడ్డి 5 మెదక్
జిల్లాల వార్తలు
గురువారం 16 మే 2024



నెలన్నరైనా తెరుచుకోని ఈఎస్ఐ డిస్పెన్సరీ!
● అద్దె చెల్లించకపోవడంతో తాళం వేసిన యజమాని
● తీవ్ర అవస్థలు పడుతున్న రోగులు
7 లో

అందరి చూపు మెదక్ వైపు


● సిట్టింగ్ స్థానంపై బీఆర్ఎస్ ధీమా
● ఆద్యంతం దృష్టిపెట్టిన కేసీఆర్, హరీశ్‌రావు
● రేసులోనే కాంగ్రెస్, బీజేపీ
● ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సీఎం రేవంత్
● పోలింగ్ సరళిపై అభ్యర్థుల పోస్టుమార్టం
● ఎవరికి వారే గెలుపుపై గంపెడాశలు



ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, మే 15 : తెలంగాణలోని 17 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరిగితే అందరి దృష్టి మాత్రం మెదక్ స్థానంపైకి మళ్లింది. ఇక్కడ పోలింగ్ జరిగిన తీరుపై రాష్ట్ర నలుమూలల నుంచి ఆరా తీస్తున్నారు. రాజకీయ విశ్లేషకులు, నాయకులతోపాటు సాధారణ వ్యక్తులు సైతం ఓటింగ్ సరళి గురించి అడిగి తెలుసుకుంటున్నారు. తాము డబుల్ డిజిట్ స్కోర్ సాధిస్తామని బీఆర్ఎస్ చెబుతున్నప్పటికీ.. కచ్చితంగా గెలిచే వాటిలో మెదక్ మొదటి స్థానంలో ఉంటుందని, ఇక్కడ గెలవకుంటే రాష్ట్రంలో ఇంకెక్కడా ఆ పార్టీకి అనుకూల పరిస్థితి లేదనే అభిప్రాయాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో మెదక్ ఫలితం ఆసక్తిగా మారింది.

మెదక్ పార్లమెంట్‌కు సంబంధించి అనూహ్యరీతిలో పోలింగ్ శాతం నమోదైంది. అంచనాలకు భిన్నంగా 75.09 శాతం నమోదు కావడంతో అభ్యర్థుల గెలుపోటములపై ప్రభావం చూపనున్నది. 2019 లోక్‌సభ ఎన్నికల పోలింగ్ శాతాన్ని పోల్చితే నాలుగు శాతం ఎక్కువగా నమోదైంది. ఈ లెక్కన దాదాపు 60వేల మంది అధికంగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. లోక్‌సభ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో 2,124 పోలింగ్ కేంద్రాలున్నాయి. మొత్తం 18,28,210 ఓటర్లకుగాను 13,72,894 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కేసీఆర్, హరీశ్‌ల కంచుకోట..



2004 నుంచి 2019 వరకు ఇక్కడ ఐదుసార్లు ఎన్నికలు జరిగాయి. 2014లో కేసీఆర్ ఎంపీగా విజయం సాధించినప్పటికీ గజ్వేల్‌లో ఎమ్మెల్యేగా గెలిచి సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. దీంతో ఎంపీ పదవికి రాజీనామా చేయగా ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపొందారు. 2019 ఎన్నికల్లోనూ 3లక్షలకు పైగా భారీ మెజారిటీతో మరోసారి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలిచారు. ఇక ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతటా బీఆర్ఎస్‌కు ప్రతికూల పరిస్థితి ఎదురైనప్పటికీ మెదక్ లోక్‌సభ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో ఆరింట గులాబీ పార్టీ వైపే ఓటర్లు మొగ్గు చూపారు. కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎమ్మెల్యేగా ఉన్న సిద్దిపేట అసెంబ్లీ కూడా ఈ లోక్‌సభ పరిధిలోనే ఉన్నాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కంటే 2.40 లక్షల ఓట్లు, బీజేపీతో పోల్చితే 4.50 లక్షల ఓట్లు ఈ లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలో బీఆర్ఎస్‌కు అధికంగా పోలయ్యాయి. ఈ లెక్కన తాజా పార్లమెంటు ఎన్నికల్లో కనీసం లక్ష మెజారిటీ అయినా వస్తుందని బీఆర్ఎస్ ముఖ్యనేతలు అంచనా వేస్తున్నారు. ఐదు నెలల వ్యవధిలోనే ఇక్కడ భారీగా మార్పు ఉండకపోవచ్చని భావిస్తున్నారు.

ఆద్యంతం బీఆర్ఎస్ ఫోకస్..

మెదక్ స్థానంపై అభ్యర్థి ఎంపిక నుంచి ఎన్నికలు పూర్తయ్యేదాకా బీఆర్ఎస్ దృష్టి సారించింది. పార్టీ అభ్యర్థిగా ఎవరుంటారనే దానిపై విస్తృతమైన చర్చ పెట్టారు. ఒకానొక దశలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులు కూడా బరిలో ఉండొచ్చనే ప్రచారం జరిగింది. చివరకు ఈ ప్రాంతంతో అనుబంధం ఉన్న మాజీ కలెక్టర్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ వెంకట్రామారెడ్డిని అనూహ్యంగా తెరమీదకు తెచ్చారు. ఇదే లోక్‌సభ పరిధిలోని తెల్లాపూర్‌లో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్న ఆయన వచ్చీ రాగానే రూ.100 కోట్ల సొంత డబ్బులను పేదలు, విద్యార్థులు, యువత సంక్షేమం కోసం ఖర్చు చేస్తానని సంచలనానికి తెరలేపారు. తన కుటుంబం మీద ప్రమాణం చేసి ప్రత్యర్థులకు సవాల్ విసిరారు. వెంకట్రామారెడ్డి వెన్నంటే హరీశ్‌రావు ప్రచారంలో అన్నీతానై వ్యవహరించారు. కేసీఆర్ సైతం మెదక్, సిద్దిపేట, నర్సాపూర్, పటాన్‌చెరు, సంగారెడ్డి అసెంబ్లీల పరిధిలోని ప్రజలతో సభలు, రోడ్‌షోలు నిర్వహించారు.

ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్, బీజేపీ..

1980లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన ఈ స్థానాన్ని దక్కించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పలువురు ఆశావహులు పోటీపడినప్పటికీ బీసీ, ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నీలం మధును బరిలోకి దింపారు. నామినేషన్ కార్యక్రమానికి స్వయంగా మెదక్‌కు వచ్చిన రేవంత్ ఆ తర్వాత సిద్దిపేట, పటాన్‌చెరులో రోడ్‌షోలు నిర్వహించారు. నర్సాపూర్‌లో రాహుల్‌గాంధీతో భారీ సభ నిర్వహింపజేశారు. మంత్రి కొండా సురేఖ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి సైతం నియోజకవర్గాల వారీగా విస్తృత పర్యటనలు చేసి కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్తేజం నింపే ప్రయత్నం చేశారు.

ఇక బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు కూడా ఈ ఎన్నికను చావోరేవో అన్నట్లుగా తీసుకున్నారు. తనను అభ్యర్థిగా ప్రకటించిన క్షణం నుంచి ఎన్నికలు ముగిసేదాకా అవిశ్రాంత పర్యటనలు చేశారు. కులాలు, వర్గాల సమీకరణతోపాటు మోదీ మేనియాను వాడవాడలా ప్రచారం చేశారు. కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో సిద్దిపేటలో సభను ఏర్పాటు చేయించారు. మెదక్‌జిల్లా అల్లాదుర్గంలో జరిగిన మోదీ సభకు జనాన్ని తరలించారు. అన్ని వర్గాలను సంఘటితం చేసుకొని తనదైన శైలిలో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేశారు.

పోలింగ్ సరళిపై పోస్టుమార్టం..

రాష్ట్రాన్ని ఆకర్షిస్తున్న మెదక్ స్థానంలో పోలింగ్ సరళిపై అభ్యర్థులు పోస్టుమార్టం ప్రారంభించారు. జూన్ 4 వరకు ఉత్కంఠను భరించలేక బూత్‌ల వారీగా పోలింగ్ వివరాలను తెప్పించుకుంటున్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పరిణామాలు, అనుకూల, ప్రతికూలతల ఆధారంగా ఓటర్లు ఎవరివైపు నిలిచారో ఒక అంచనాకు వస్తున్నారు. ప్రాథమిక అంచనాలో మాత్రం ముగ్గురు అభ్యర్థులు గెలుపుపై పూర్తిధీమాతో కనిపిస్తున్నారు. సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాకలో బీఆర్ఎస్ స్పష్టమైన మెజారిటీ సాధిస్తుందని, పటాన్‌చెరు, నర్సాపూర్‌లో స్వల్ప మెజారిటీ ఉంటుందని భావిస్తున్నారు. ఇక సంగారెడ్డి, మెదక్, పటాన్‌చెరు, నర్సాపూర్, గజ్వేల్‌పై కాంగ్రెస్ ఆశలు పెట్టుకోగా.. దుబ్బాక, గజ్వేల్, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, పటాన్‌చెరులో అనుకూల పరిస్థితులు కనిపించాయని బీజేపీ ధీమాతో ఉంది. రైతులు, వృద్ధులు, పటిష్టమైన కార్యకర్తల బలమే తమను గెలిపిస్తుందని బీఆర్ఎస్.. మహిళలు, నిరుద్యోగులు, క్యాడర్ బలంపై కాంగ్రెస్.. యువత, ప్రభుత్వ ఉద్యోగులు, హిందుత్వవాదుల మద్దతుపైన బీజేపీ ఆశలు పెట్టుకున్నాయి. మరి ఎవరి ఆశలు ఫలిస్తాయో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

సరదాగా సురేష్‌షెట్కార్



ఆంధ్రజ్యోతి దినపత్రికను చూస్తూ ఫోన్ మాట్లాడుతున్న జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్

నారాయణఖేడ్, మే 15 : నెల రోజులుగా ఎన్నికల ప్రచారంలో బిజీబిజీగా గడిపిన జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్‌కుమార్ షెట్కార్ పోలింగ్ పూర్తికావడంతో విశ్రాంతి తీసుకున్నారు. బుధవారం నాయకులతో చిట్‌చాట్ చేయడమే కాకుండా తన వద్దకు వచ్చిన కార్యకర్తలతో పోలింగ్ సరళి గురించి తెలుసుకున్నారు. నారాయణఖేడ్‌లోని తన ఇంటి ఆవరణలో కూర్చొని కార్యకర్తలతో సరదాగా మాట్లాడుతూ కనిపించారు.

ఓట్ల పండుగ.. ఆదాయం దండిగా!

● నాలుగు రోజుల్లో ఆర్టీసీకి రూ.4.30 కోట్లు
● మెదక్ రీజియన్‌కు సమకూరిన ఆదాయం



సంగారెడ్డి అర్బన్, మే 15 : లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసేందుకు ఓటర్లు తమ స్వస్థలాలకు పయనం కావడంతో ఆర్టీసీకి భారీగా ఆదాయం సమకూరింది. మెదక్ రీజియన్ పరిధిలోని ఎనిమిది డిపోల నుంచి ఎన్నికల నిమిత్తం 323 బస్సు సర్వీసులు అదనంగా నడిపారు. మరో 17 బస్సులను ఏపీకి తిప్పారు. సుమారు 10,36,200 మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేశారు. దీంతో మెదక్ రీజియన్‌కు రూ.4.30 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ నెల 11వ తేదీ నుంచి 14 వరకు అదనంగా లక్షా 13 వేల కిలోమీటర్లను తిప్పినట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు. మెదక్ రీజియన్‌లోని సిద్దిపేట డిపోకు ఈ సారి ఎక్కువ ఆదాయం సమకూరగా, ఆ తర్వాత మెదక్ డిపోకు వచ్చింది.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC,థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము తేది. 23.05.2024 నాడు వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
JGPETPJ2311180004	RAJU MANNE	NRSMKPJ2311270007	BAKKA SRINIVAS GOUD
JGPETPJ2311220007	NAROTHAMKUMAR SAYYA	SNGRYPJ2311160003	KANAPURAM SRINIVAS REDDY
JGPETPJ2311270003	VENKATESHAM E MANNE	CHVLAPJ2311060002	HARISWAR REDDY GOLLAGUDEM
MEDA1PJ2308010004	SUDHAKAR G		
MEDA1PJ2308040012	KESHARIYAM SIRVI LERCHA	CHVLAPJ2308220004	CHANDANAVEELY KAVITHA
MEDA1PJ2311080015	MANJULA KUMMARI	PARGIPJ2311020001	SRISAILAM VADDE VADDE
MEDA1PJ2308080004	SUDHAKAR G	PARGIPJ2311150007	RAVIKUMAR KOTAPLLY
MEDA1PJ2311080022	RENUKA JAKKULA	PARGIPJ2311170006	NARESH T
MEDA1PJ2308190008	RAJU BANDARI	PARGIPJ2311210004	MAHIPAL RAPOL
MEDA1PJ2308240004	GURUVAIAH ERUKALA	PARGIPJ2311270005	SRISAILAM ERRA
NRSMKPJ2311020003	AKULA SHEKAR	PARGIPJ2311280005	VINODKUMAR EMMADI
NRSMKPJ2311030006	MAHESH KUMAR AVANCHA	PARGIPJ2311290008	VINODKUMAR EMMADI
NRSMKPJ2308070008	NEERUDI RATHNAIAH	SDSPTPJ2308140001	CHAKRAPANI VANNAPURAM
NRSMKPJ2311080007	SHEKAR ERRAGALLA	TNDURPJ2311200006	MUDAVATH JAGAN
NRSMKPJ2311090002	CHIGURU GOPAL	TNDURPJ2311210006	VENKATESHAM B
NRSMKPJ2311100005	YERUKALA CHANDU	VIKRBPJ2308120004	HEERYA BANAVATH
NRSMKPJ2308110006	ERAGALLA NARSIMULU	ZHRBDPJ2311020010	SRINIVAS GOUD TEKULAPALLY
NRSMKPJ2311130010	KONYALA RAMESH		
NRSMKPJ2308160002	JAKKAPALLY YADA GOUD	ZHRBDPJ2311030006	LAXMI MATTAM
NRSMKPJ2308170006	JAWEEDALLI MOHAMMAD	ZHRBDPJ2311030002	JARUSHA KAVELI
NRSMKPJ2311200001	PAVAN KALYAN MALAVATH	ZHRBDPJ2311080001	LAXMI CHAKALI
NRSMKPJ2311200005	POCHAAH DONTHI	ZHRBDPJ2311080008	SRINIVAS KAPPODA
NRSMKPJ2311210006	ABDUL LAYEEQ KHAN	ZHRBDPJ2311110006	YELLAMMA BANTARAM
NRSMKPJ2311250001	ABDUL KHADAR SHAIK	ZHRBDPJ2311250004	BUJJAMMA CHIMNAPOOR
NRSMKPJ2311270005	MACHKURI VISHNU VARDHAN	ZHRBDPJ2311280006	KANDIYAM LAXMI

క్రింద ఉదహరించిన చిరునామా వద్ద వేలం వేయడం జరుగుతుంది: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం. 3-6-629, 3 వ అంతస్తు,వీధి నం.8,భూపాల్‌రెడ్డి కాంప్లెక్స్ ,హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. వేలం సమయం: 11.00 AM
మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ మల్లికార్జున రెడ్డి.అ. ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.
తేది: 16.05.2024
స్థలం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సాగుకు సమాయత్తం

వానాకాలం పంటల ప్రణాళిక ఖరారు

● అంచనాలను సిద్ధం చేసిన వ్యవసాయ శాఖ
● సంగారెడ్డి జిల్లాలో 7.24 లక్షల ఎకరాల్లో సాగు
● మెదక్ జిల్లాలో 3.73 లక్షల ఎకరాలు
● విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు



ట్రాక్టర్‌తో దుక్కులు దున్నుతున్న రైతు

మెదక్/సంగారెడ్డి టౌన్, మే 15 : వానాకాలం (ఖరీఫ్) సీజన్ పంటల సాగు ప్రణాళికను వ్యవసాయశాఖ సిద్ధం చేసింది. ఏ పంట ఎంత మేరకు సాగు కానున్నది. ఇందుకు అనుగుణంగా ఏ రకం విత్తనాలు ఎంత మేరకు అవసరం అవుతాయని అంచనాలను రూపొందించారు. గత సీజన్ కంటే ఈసారి వరి, పత్తి సాగు విస్తీర్ణం పెరిగే అవకాశమున్నట్లు అంచనా వేశారు.

తొలకరి వర్షాలపై ఆశలు

సింగూరు, నల్లవాగు, నారింజ, ఘనపురం సాగునీటి ప్రాజెక్ట్‌లతో పాటు చెరువులు, కుంటలు, బోరుబావులపై ఆధారపడి రైతులుపంటలు వేస్తుంటారు. ఏటా వానాకాలంలో ప్రధానంగా పత్తి, వరి పంటలను సాగు చేస్తున్నారు. వీటితో పాటు కంది, పెసర, మినుము, సోయాబీన్ తదితర పంటలపై ఆసక్తి చూపుతున్నారు. ఈసారి తొలకరిలోనే వర్షాలు బాగా కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించిన నేపథ్యంలో అన్నదాతలు వానాకాలం సీజన్‌పై ఆశలు పెంచుకున్నారు.

గతేడాదికి మించి..

గతేడాది సంగారెడ్డి జిల్లాలో అన్ని పంటలు కలిపి 7,17,529 ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా వేయగా 7,11,548 ఎకరాలు సాగైంది. ఇందులో పత్తి 3,50,936 ఎకరాలకు గాను 3,48,946 ఎకరాల్లో సాగు చేశారు. వరి 1,38,380 ఎకరాల అంచనాకు 1,34,934 ఎకరాల్లోనే సాగైంది. మెదక్ జిల్లాలో గత సీజన్‌లో 3,00,967 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా, 37,321 ఎకరాల్లో పత్తి పంట వేశారు. ఈసారి అంతకు మించి సాగయ్యే అవకాశమున్నట్లు వ్యవసాయశాఖ అంచనా వేస్తున్నది.

సాగు ఇలా..

ఈసారి సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 7,24,405 ఎకరాల్లో అన్ని రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. ఇందులో అత్యధికంగా పత్తి 3.60 లక్షల ఎకరాల్లో, వరి 1.50 లక్షల ఎకరాల్లో సాగు చేయొచ్చని ప్రణాళికలు సిద్ధం చేశారు. మొక్కజొన్న 14,200, సోయాబీన్ 77,600, కంది 79,500, మినుములు 6,300, పెసర్లు 9,800, చెరకు 25,000 ఎకరాల్లో సాగు చేసే అవకాశాలున్నాయని ఆ శాఖ అంచనా వేసింది. మెదక్ జిల్లా వ్యాప్తంగా 3,73,509 ఎకరాల్లో పంటలు సాగు చేయనున్నట్లు అంచనా వేశారు. అందులో వరి పంట 3,27,113 ఎకరాల్లో సాగు చేయొచ్చని, పత్తి 40,619 ఎకరాల్లో సాగవుతుందని ప్రణాళిక రూపొందించారు. మొక్కజొన్న 2,820, 1,125 కందులు, మినుములు 383, చెరకు 109, పెసర 1027 ఎకరాల్లో, మిగతా ఉద్యానవన పంటలు పండించే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ శాఖ అంచానా వేసింది.

విత్తనాలు, ఎరువులపై దృష్టి

సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మెదక్ జిల్లాలో 79,785 క్వింటాళ్ల విత్తనాలు అవసరమవుతాయని అంచనా వేశారు. వరి 78,500 క్వింటాళ్లు, పత్తి విత్తనాలు 238 క్వింటాళ్లు, కంది 123, మొక్కజొన్న 720, జొన్న 6, మినుప 53, పెసర విత్తనాలు 145 క్వింటాళ్లు అందుబాటులో ఉంచనున్నారు. సంగారెడ్డి జిల్లాలో వరి విత్తనాలు 33,956 క్వింటాళ్లు, కంది 67,165, మొక్కజొన్న 10,985, సోయాబీన్ 59,095, పెసర్లు 7,020, మినుములు 4,455 క్వింటాళ్లు, 7 లక్షల ప్యాకెట్ల పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచనున్నారు. అలాగే అవసరమైన ఎరువుల కోసం అధికారులు యాక్షన్‌ప్లాన్ రూపొందించారు.

అమ్మో ఇంత పిరమా?

● చుక్కల్లో మిర్చి, అల్లం, వెల్లుల్లి ధరలు
● మామిడి పచ్చళ్ల తయారీపై ప్రభావం



నారాయణఖేడ్, మే 15 : మామిడి కాత చేతికి అందడానికి తోడు వేసవి సెలవులు కావడంతో జనాలు పచ్చళ్లు చేసుకోవడంపై దృష్టి సారిస్తారు. మిర్చి, అల్లం, వెల్లుల్లి వంట నూనె ధరలు చుక్కలనంటుతుండంతో పచ్చడి చేసుకోవడానికి సాధారణ జనాలు జంకుతున్నారు. మామిడికాయ పచ్చడి చేసుకోవడానికి ప్రధానంగా అల్లం, వెల్లుల్లి, మిర్చి పొడి అవసరం. గత సంవత్సరం అల్లం, వెల్లుల్లి ధరలు కిలో రూ.100 నుంచి 120 వరకు ఉండగా, ప్రస్తుతం వెల్లుల్లి కిలో రూ.240, అల్లం నాణ్యమైనది రూ.140 చొప్పున విక్రయిస్తున్నారు. పచ్చళ్లకు వినియోగించే కారం పొడి కిలో రూ.600 వరకు ఉంది. నువ్వులు, ఆవాల ధరలు కూడా గతంలో కంటే పెరిగాయి. ఈ సంవత్సరం మామిడికాత ఆశాజనకంగా కాసినప్పటికీ, ఎండల తీవ్రత వల్ల మామిడి కాయలు దెబ్బతినడంతో నాణ్యమైన కాయలను అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మార్కెట్లో మామిడి పచ్చడి కాయలు సైజును బట్టి రూ.8 నుంచి 10 వరకు విక్రయిస్తున్నారు. వాటిని ముక్కలుగా చేసుకోవడానికి ఒక్కో కాయకు రూ.4 చొప్పున తీసుకుంటున్నారు. గుజ్జు కాయలు కిలో రూ.80 చొప్పున విక్రయిస్తున్నారు. ఎండాకాలంలో మామిడి కాయలతో పచ్చళ్లు చేసుకొని ఏడాది పాటు తినడానికి జనాలు ఆసక్తి చూపుతారు. ఈ సంవత్సరం పచ్చళ్లు తయారు చేసుకోవడానికి అవసరమైన అన్ని సరుకుల ధరలు చుక్కలనంటడంతో వాటి తయారీకి భయపడుతున్నారు.



మామిడికాయను ముక్కలుగా చేస్తున్న దృశ్యం

పెండింగ్ వేతనాల కోసం పొగగొట్టంపైకి..

● బిడ్డ పెళ్లి కోసం కార్మికుడి చర్య
● చెల్లిస్తేనే దిగివస్తానని మొండిపట్టు
● అధికారుల హామీతో కిందికి..



పొగగొట్టం ఎక్కిన కార్మికుడు

జహీరాబాద్, మే 15: జహీరాబాద్ మండల పరిధి కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ కర్మాగార యాజామాన్యం ఓ కార్మికుడు బుధవారం కర్మాగారం పొగగొట్టం ఎక్కి, పెండింగ్ వేతనం చెల్లిస్తేనే కిందికి దిగుతానని భీష్మించుకుని కూర్చున్నాడు. దీంతో అధికారులు, నేతలు వచ్చి బుధవారం రాత్రిలోగా వేతనం సమకూరుస్తామని చెప్పడంతో ఆందోళన విరమించి కిందికి దిగాడు.

వివరాల్లోకి వెళ్లితే.. ట్రైడెంట్ కర్మాగారంలో అల్లి రమేష్‌బాబుతో పాటు కార్మికులకు 12 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. రమేష్‌బాబుకు సుమారు రూ.2లక్షల పైచిలుకు వేతనం రావాల్సి ఉంది. దీంతో ఆయన బుధవారం కర్మాగారం పొగగొట్టం ఎక్కారు. తన కూమార్తె వివాహం ఉందని, వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశాడు. తోటి కార్మికులు వెంటనే పోలీసులకు, ప్రజాప్రతినిధులకు, కార్మిక శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, కార్మిక శాఖ డిప్యూటీ లేబర్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్, అసిస్టెంట్ లేబర్ అధికారి యాదయ్య, పట్టణ సీఐ రాజబోయిన రవి, చిరాగ్‌పల్లి ఎస్ఐ నరేష్, కార్మిక సంఘం నాయకుడు హుగ్గెల్లి రాములు తదితరులు వచ్చి పొగగొట్టం ఎక్కిన కార్మికుడిని కిందికి దింపేందుకు ప్రయత్నించారు. అయితే, తక్షణమే పెండింగ్ వేతనం చెల్లిస్తేనే దిగుతానని భీష్మించుకూర్చున్నాడు. రాష్ట్ర ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి వెంటనే పరిశ్రమల శాఖ మంత్రి దుదిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. డిప్యూటీ లేబర్ కమిషనర్ సైతం కర్మాగార యాజమాన్యంతో మాట్లాడారు. కార్మికులు అల్లి రమేష్‌బాబు, శేఖర్‌ల కుమార్తెల వివాహం ఉన్నందున వారికి బుధవారం రాత్రి వరకు వేతనాలు సమకూరుస్తామని, మిగిలిన కార్మికులకు బుధవారం సంగారెడ్డి కలెక్టర్ సమక్షంలో సమావేశం నిర్వహించి, వేతనాలు వచ్చేలా చూస్తామని చెప్పడంతో అల్లి రమేష్‌బాబు కిందికి దిగేందుకు అంగీకరించాడు. దీంతో అగ్నిమాపక శాఖ వారు కార్మికుడిని కిందికి దించారు.

ట్రైడెంట్ కార్మికుల వేతన వెతలు

● 12 నెలలుగా జీతం లేక విలవిల
● కుటుంబపోషణ భారమైందని ఆందోళన
● సుమారు రూ.5 కోట్ల బకాయిలు

6 లో



SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC,థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 23-05-2024 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 8-4-1, ఎల్ ఐసి డివిజనల్ కార్యాలయం సమీపంలో,గణేష్ నగర్, కరీంనగర్.505001

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
GJWELPJ2311020001	MUKESH DAS DASS	HUNBDPJ2311140008	BHAGYA KAVVAMPELLI
GJWELPJ2311020005	BALA KANAKAIAH BAIKANI	HUNBDPJ2311160011	SRIKANTH ALUGU
GJWELPJ2311090005	MUKESH D DASS	HUNBDPJ2311180003	VENNELA THOGARA
GJWELPJ2311090004	MUKESH DAS DASS	HUNBDPJ2311230005	JAYAVARDHAN JERIPOTHULA
GJWELPJ2311100001	ANJANEYULU KODARI		
GJWELPJ2311130001	SASHIKANTA RACHARIA	HUNBDPJ2308280018	RAJAIAH SHIVARATHRI
GJWELPJ2311140007	MUKESH D DASS	HUNBDPJ2311280001	ELLAIAH GADEGONI
GJWELPJ2311160006	TAJUODDIN MOHAMMAD	TSIDDPJ2310250001	BOINI SRINIVAS
GJWELPJ2311170003	CHANDRA KALA SHEK	HUNBDPJ2311290005	SADANANDAM ADAPALLI
GJWELPJ2311200004	PRAVEEN PARIHAR	HUNBDPJ2311290009	MAHENDER POTHARAVENI
GJWELPJ2311240004	ANJANEYULU GOUD GADDAM	HUNBDPJ2312010008	CHAND MIYA MOHAMMAD
		SIDP2PJ2311010005	JANAGAM VENKATESH
GJWELPJ2311280005	BALARAJU NAGAPURI	SIDP2PJ2311220002	MAHESH BELLE
GJWELPJ2311280001	MALLIKARJUN PEDAPALLY	TSIDDPJ2311020001	GADDI BHANU PRAKASH
GJWELPJ2311290002	ANITHA BOPPA	SIRCIPJ2311140001	RAMESH GOLLEM
GJWELPJ2311290005	MUTHYALU CHILUKA	SIRCIPJ2311290005	RAJASHEKAR GOKA
GJWELPJ2312010006	MUKESH DASS	VMLVDPJ2311150003	RAJENDHAR MERUPULA
HUNBDPJ2308090004	ANJANEYULU CHOPPARI	VMLVDPJ2311210009	KHAJA SHARIF
HUNBDPJ2311100007	NAGARAJU PINIKASHI	VMLVDPJ2311270002	KAMALAKAR MALLEVENI
HUNBDPJ2311130007	ABHISHEK PUNNAM	VMLVDPJ2311270008	SRINIVAS GOUD MERUGU
HUNBDPJ2311130011	SRINIVAS DANDUGULA	VMLVDPJ2311270004	KAMALAKAR MALLE
HUNBDPJ2311140013	MANOJ GOOLLA	VMLVDPJ2312010006	RAJBHARATH CHIDURAL

వేలం తేది: 23-05-2024 వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నం. 1-8-588, 3వ అంతస్తు, వైష్ణవి హీరో హోండా షో రూమ్ పైన, నక్కలగుట్ట, హైన్మకొండ.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
CHRILPJ2311070014	EPPAKAYALA NARSIMHULU	CHRILPJ2311210004	KALYANAM RAJU
CHRILPJ2311090003	PRASAD RACHAMALLA	CHRILPJ2311220013	RAJU ALDDA
CHRILPJ2311100002	EERU KAMALAKAR	CHRILPJ2311220007	KADAMANCHI MALLAIAH
CHRILPJ2311130006	BANDAMIDI SRINIVAS	CHRILPJ2311220010	GUDEPU RAMULU
CHRILPJ2311150002	RAMESH GAGILLAPURAM	CHRILPJ2311270003	NARADASU KOMURAVELLI
CHRILPJ2311180008	CHENNURI SRINIVAS	CHRILPJ2308300003	NARSIMHULU JAKKU
CHRILPJ2311200011	KRISHNA TALLAPALLY	CHRILPJ2311290004	SHAMBUNIGARI BHARGAVI
CHRILPJ2311210008	MOHAMMED ABDUL KAREEM		

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ ఎం.అశోక్ కుమార్/ఎం.సురేష్ కుమార్ ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును.కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.
తేది: 16.05.2024
స్థలం: కరీంనగర్/వరంగల్
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మెగా లోక్ అదాలత్‌పై న్యాయవాదుల ప్రచారం

నారాయణఖేడ్, మే 15: ఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఈనెల 8న నిర్వహించనున్న మెగా లోక్ అదాలత్‌కు సంబంధించి బుధవారం కోర్టు ఆవరణలో స్థానిక బార్ అసోసియేషన్ న్యాయవాదులు ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి, లక్ష్మణ్‌రావు, బోజిరెడ్డి, చంద్రశేఖర్‌రావు, నర్సింహారావు, సంగమేశ్వర్‌రెడ్డి, కోర్టు సిబ్బంది సంజీవ్‌లు, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ మెగా లోక్ అదాలత్‌లో ఇరువర్గాల వారు పరస్పరం అంగీకరిస్తే కేసులను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందని, అందువల్ల రాజీ మార్గమే రాజ మార్గమని, అందువల్ల మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.



ఖేడ్‌లో మెగా లోక్ అదాలత్ గురించి కరపత్రాలతో ప్రచారం చేస్తున్న న్యాయవాదులు

ట్రైడెంట్ కార్మికుల వేతన వెతలు

- 12 నెలలుగా జీతం లేక విలవిల
- కుటుంబపోషణ భారమైందని ఆందోళన
- సుమారు రూ.5 కోట్ల బకాయిలు



మూతపడి వెలవెలబోతున్న ట్రైడెంట్ కర్మాగారం

జహీరాబాద్, మే 15 : ఒకప్పుడు చెరకు పంటతో ఉన్న ఎడ్లబండ్లు, లారీలు, కార్మికులు, రైతులు, అధికారులతో కళకళలాడిన జహీరాబాద్ మండల పరిధిలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ కర్మాగారం నేడు వెలవెలబోతుంది. నాలుగేళ్లుగా కర్మాగారం నిర్వహణ దయనీయంగా మారింది. కార్మికులకు కూడా జీతాలు ఇవ్వలేని దుస్థితి నెలకొన్నది.

దివంగత నేత, మాజీ మంత్రి బాగారెడ్డి స్థానిక రైతుల ఇబ్బందులు, నిరుద్యోగ సమస్యను గుర్తించి 1970లో సుమారు 70 ఎకరాల్లో కర్మాగారం ఏర్పాటుకు శ్రీకారం చుట్టించారు. ప్రారంభ సమయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు వేల ఎకరాల్లో చెరకు పంట ఉండగా ప్రస్తుతం 22 వేల ఎకరాలకు విస్తరించింది. నాలుగైదేళ్ల వరకు సజావుగ సాగిన కర్మాగారం.. క్రషింగ్ సకాలంలో జరుపకపోవడం, కార్మికులకు వేతనాలు, రైతులకు చెరకు పంట బకాయిలు చెల్లించకపోవడం వంటి సమస్యలతో సతమతమవుతూ వచ్చింది. కొన్నాళ్ల క్రితం కర్మాగారానికి సంబంధించిన స్థలాన్ని యాజామాన్యం కొంత భాగం విక్రయించడంతో రైతుల్లో, కార్మికుల్లో ఆందోళన మొదలైంది. దీంతో స్థానిక రైతులు, కార్మికులు కలిసి అధికారులను, నాయకులను ఆశ్రయించి కర్మాగారం యథావిధిగా నడిపించాలంటూ ఒత్తిడి తెచ్చారు. అధికారులు యాజామాన్యంతో చర్చలు జరిపి అన్ని విధాలుగా సహకరిస్తామంటూ హామీ ఇవ్వడంతో లక్ష్యానికి లోబడి చెరకు పంటను క్రషింగ్ చేస్తూ మొక్కుబడిగా నడిపిస్తూ వచ్చారు. 2023-24 సంవత్సరంలో కర్మాగారం మొత్తానికే నడపకపోవడంతో రైతులు చెరకుపంట తరలింపుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకున్నారు.

కార్మికుల పరిస్థితి దయనీయం

గత సంవత్సరం కర్మాగారంలో క్రషింగ్ నిలిపివేయడంతో అందులో పనిచేసే 168 మంది కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. రైతులైతే నాయకులను, అధికారులను ఆశ్రయించి పెండింగ్ బిల్లులను ఎలాగోలా విడుదల చేయించుకోగా, కార్మికులను పట్టించుకునే వారు కరువయ్యారు. కర్మాగారంలో క్రషింగ్ జరగకపోయినప్పటికీ ప్రతీరోజు ఫ్యాక్టరీకి వచ్చి, రిజిష్టర్‌లో సంతకాలు చేస్తున్నారు. 168 మంది కార్మికులకు 12 నెలలకు సంబంధించి రూ.5కోట్ల వరకు బకాయిపడ్డారు. అందులో వేతనాలు, ఎల్ఐసీ, పీఎఫ్, ఉద్యోగ విరమణ పొందిన కార్మికుల బెనిఫిట్స్ తదితరాలు ఉన్నాయి. ఒక్కసారిగా కర్మాగారం మూతపడడంతో తాము ఎలా బతకాలని, కుటుంబపోషణ భారంగా మారిందని కార్మికులు వాపోతున్నారు. వేతనాల చెల్లింపుల విషయమై కార్మిక శాఖ అధికారులకు, జిల్లా ఉన్నతాధికారులకు, పాలకులకు, నాయకులకు విన్నవించినా ప్రయోజనం లేకుండాపోయిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాలు ఇవ్వాలని జహీరాబాద్ పట్టణంలో రోడ్లపై, కర్మాగారం ఎదుట ఆందోళన చేపట్టిన పట్టించుకోలేదని కార్మికులు తెలిపారు. అయితే చెరకు బిల్లుల చెల్లింపుల విషయంలో అధికారులు రెవెన్యూ రికవరి యాక్టు ఉపయోగించి యాజామాన్యంపై ఒత్తిడి తెచ్చి ఇప్పించారని, ఇదే తరహాలో తమకు పెండింగ్ వేతనాలు ఇప్పించేలా కార్మికులు కోరుతున్నారు.



కర్మాగారంలో ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్మికులు

వస్తున్నం.. పోతున్నం



కర్మాగారం పెండింగ్ వేతనాలు ఇవ్వకపోయినా, ఇస్తారేమోననే ఆశతో ప్రతీరోజు కర్మాగారానికి వస్తున్నం. రిజిష్టర్‌లో సంతకాలు చేసి పోతున్నం. ఒక్కో కార్మికుడికి 12 నెలల కాలంగా రూ.2లక్షల పైచిలుకు ఇవ్వాల్సి ఉంది. జీతం లేక కుటుంబాన్ని పోషించడం కష్టమైతుంది. ఉన్నతాధికారులు, నాయకులు జోక్యం చేసుకుంటే తప్ప వేతనాలు వచ్చేలా లేవు. రాని పరిస్థితి ఏర్పడింది.

- జగదీష్, కార్మికుడు

కార్మికులకు వేతనాలు ఇప్పిస్తాం



ట్రైడెంట్ యాజామాన్యం కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించేవరకు విశ్రమించేం. పలుమార్లు అధికారులకు, నాయకులకు విన్నవించాం. రైతులకైతే ఎలాగో చెరకు పెండింగ్ బిల్లులైతే ఇప్పించాం. యాజామాన్యంపై ఒత్తిడి తీసుకువచ్చి కార్మికులందరికీ పెండింగ్ బిల్లులు ఇప్పించేలా కృషి చేస్తాం. ఇవ్వని పక్షంలో కార్మిక చట్టాల ఆధారంగా కర్మాగారంపై చర్యలకు ఉపక్రమిస్తాం. ప్రభుత్వం కర్మాగారాన్ని ఆధీనంలోకి తీసుకుని పునరుద్ధరిస్తే రైతులకు, కార్మికులకు న్యాయం చేకూరుతుంది.

- హుగ్గెల్లి రాములు, కార్మిక సంఘం నాయకుడు

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

- పీఆర్సీ కమిషన్ చైర్మన్‌కు విన్నవించిన టీఎస్ఎస్‌టీఏ సభ్యులు



పీఆర్సీ కమిషన్ చైర్మన్‌తో టీఎస్ఎస్‌టీఏ సభ్యులు

కొండపాక, మే 15: తెలంగాణ రెండో పీఆర్సీ కమిషన్ చైర్మన్ ఎం.శివశంకర్‌ను టీఎస్ఎస్‌టీఏ(తెలంగాణ నాన్ స్పోస్ అసోసియేషన్) సంఘం రాష్ట్ర కమిటీ బుధవారం బీఆర్‌కే భవన్‌లో కలిసి పీఆర్సీ ప్రతిపాదనలు అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే ఉద్యోగస్తులకు, ఉపాధ్యాయులకు బేసిక్ పేలో 10 శాతం అదనపు అలవెన్స్ ఇవ్వాలని భార్యాభర్తలు ఇద్దరు ఉద్యోగులైతే వారిద్దరు పనిచేస్తున్న ప్రాంతాల మధ్య 60 కిలోమీటర్ల దూరం కన్నా ఎక్కువ ఉన్నప్పుడు మాత్రమే ఇద్దరికీ హెచ్ఆర్ఏ ఇవ్వాలని, భార్యాభర్తలలో ఎవరో ఒకరు ఉద్యోగస్తులైనచో వారికి నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. ఎస్టీటీ, ఎస్ఏల మధ్య ఉన్న పే స్కేల్ వ్యత్యాసాన్ని తగ్గించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబసభ్యులు మరణిస్తే వారికి 16 రోజుల కర్మకాండ సెలవులు ఇచ్చే విధంగా ప్రతిపాదించాలన్నారు. అలాగే ఉద్యోగులందరికీ కామన్ హెచ్ఆర్ఏ ఉండాలని, పీఆర్సీ 40 శాతం ఇచ్చేవిధంగా ఉండాలన్నారు. పీఆర్సీ ఏరియర్స్ నోషనల్‌గా నష్టపోకుండా ఏరియర్స్ ద్వారా వచ్చే నగదును ఒకేసారి చెల్లించాలని కోరారు. కనీస వేతనం రూ.35 వేలు, గరిష్ఠంగా రూ.2.90 లక్షలు ప్రతిపాదించాలని కోరారు. 12 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఎస్టీటీలకు ఎస్ఏగా గుర్తిస్తూ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, ఎస్ఏగా 12 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నట్లయితే జీహెచ్ఎంగా గుర్తిస్తూ ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు. డీఏలను వెంటనే విడుదల చేయాలని, ప్రస్తుతం ఉన్న గ్రాట్యూటీ రూ.16 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు పెంచాలని కోరారు. కమిషన్‌ను కలిసిన వారిలో అధ్యక్షుడు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి సక్కుబాయి, దేవరుషి, కృష్ణకుమారి, పద్మారెడ్డి, రూపారాణి ఉన్నారు.

భార్యతో గొడవపడి ఆటోడ్రైవర్ ఆత్మహత్య



స్వామి(ఫైల్)

గజ్వేల్, మే 15: భార్యతో గొడవపడి ఆటోడ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గజ్వేల్ పట్టణంలో బుధవారం ఉదయం చోటు చేసుకున్నది. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని 11వ వార్డు బీసీ కాలనీకి చెందిన వసుల స్వామికి ఆయన భార్య లత మధ్య కుమారుడి విషయమై గొడవ జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన స్వామి మంగళవారం రాత్రి ఇంట్లోంచి వెళ్లిపోయాడు. బుధవారం ఉదయం రాజిరెడ్డిపల్లి రోడ్డులో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు గజ్వేల్ సీఐ సైదా తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య లత, ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు.

వృద్ధురాలిని తప్పించబోయి కారు బోల్తా



బోల్తా పడిన కారు

గజ్వేల్, మే 15: గజ్వేల్ మండలం కొడకండ్ల రాజీవ్ రహదారిపై వృద్ధురాలిని తప్పించబోయి కారు బోల్తాపడింది. సిద్దిపేట నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు రోడ్డు దాటుతున్న వృద్ధురాలిని తప్పించబోయి బ్రేక్ వేయడంతో వెనుక నుంచి వచ్చిన మరో కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో బెలూన్ తెరుచుకోవడంతో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. గమనించిన స్థానికులు కారులోని వారిని బయటకు తీశారు.

ప్రయాణికురాలి కాలు పైనుంచి వెళ్లిన బస్సు చక్రం

రాయపోల్, మే 15: బస్సు దిగి వెళ్తున్న క్రమంలో ఓ ప్రయాణికురాలి కాలి పైనుంచి బస్సు చక్రం వెళ్లడంతో తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన రాయపోల్‌లో చోటు చేసుకున్నది. బాధిత కుటుంబ సభ్యులు, ఎస్ఐ రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం.. ఎండీ.సఖీనబీ బుధవారం దౌల్తాబాద్‌లో ఆర్టీసీ బస్సు ఎక్కి రాయపోల్‌లోని బంధువుల ఇంటికి బయలుదేరింది. రాయపోల్‌లో బస్సు దిగి పక్కకు వెళ్తున్న క్రమంలో డ్రైవర్ బస్సును ముందుకు కదలించాడు. దీంతో బస్సు వెనుక టైరు సఖీనబీ ఎడమ కాలు పైనుంచి వెళ్లగా తీవ్రంగా గాయపడింది. డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతోనే ఘటన చోటు చేసుకున్నదని, అతనిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలి మేనల్లుడు షాదుల్లా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మెదక్‌లో భారీ వర్షం

- రోడ్లపై నిలిచిన వర్షపునీరు, పొంగిన డ్రైనేజీలు

మెదక్, మే 15: జిల్లా కేంద్రమైన మెదక్‌లో బుధవారం రాత్రి భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకూ ఎండ ఉండడంతో ప్రజలు తీవ్ర ఉక్కబోతకు గురయ్యారు. రాత్రి తొమ్మిది గంటలకు ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. రోడ్లపై వర్షపునీరు చేరి వాహన చోదకులకు, పాదచారులకు ఇబ్బందులు కలిగాయి. మెదక్ పట్టణంలో డ్రైనేజీలలో వర్షం నీరు పొంగిపొర్లింది. భారత్ గ్యాస్ ఏజెన్సీ నుంచి చమన్ చౌరస్తా వరకూ రోడ్లు జలమయమయ్యాయి. రాందాస్ చౌరస్తా, పాత సురేందర్ హాస్పిటల్ ఎదుట రహదారులపై నీరు నిలిచి వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. రానున్న వర్షాకాలం కల్లా డ్రైనేజీ వ్యవస్థను సరిచేయకపోతే ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పట్టణవాసులు వాపోతున్నారు. ఈ వర్షం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఆరబోసిన ధాన్యం నీటికి తడిసిందని, తడిసిన వడ్లను నిర్వాహకులు తూకం వేయరని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక మామిడి తోటలకు నష్టం వాటిల్లుతుందని వాపోతున్నారు.

కల్తీ పెట్రోల్‌తో వాహనదారుల ఆందోళన



కల్తీ పెట్రోల్‌ను చూపిస్తున్న వాహనదారుడు

ములుగు, మే 15: వాహనాల్లో పోయించుకున్న పెట్రోల్‌లో కల్తీ జరిగింది. పెట్రోల్‌లో నీళ్లు రావడంతో బంక్ వద్ద బుధవారం ఆందోళన చేపట్టారు. ములుగు మండల కేంద్రంలోని శ్రీ విద్యా సరస్వతి పెట్రోల్ బంక్‌లో వాహనదారులు పెట్రోల్ పోయించుకున్నారు. పెట్రోల్‌లో నీళ్లు కలవడంతో వాహనాలు మొరాయించాయి. దాంతో వాహనదారులు పెట్రోల్ బంక్ వద్ద గొడవకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని, వాహనదారులకు నచ్చజెప్పి పంపించేశారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 22 మందికి జరిమానా

సిద్దిపేట క్రైం, మే 15: వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీబాబు తమ సిబ్బందితో కలిసి నెలరోజుల క్రితం నుంచి సిద్దిపేట పట్టణంలోని పరిసర ప్రాంతాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో 22 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిని బుధవారం సిద్దిపేట కోర్టులో హాజరుపరచగా.. విచారణ చేసి 22 మందికి రూ.25,500 జరిమానా విధించారు. ఈ సందర్భంగా సీఐ లక్ష్మీబాబు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని, రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పారు.



















ఆరోగ్య ప్రదాయిని తాటిముంజలు

వేసవిలో దొరికే ముఖ్యమైన పండ్లలో తాటి ముంజలు ఒకటి.. ఆరోగ్య ప్రదాయినిగా వీటికి ప్రత్యేక స్థానమున్నది. రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యాన్ని ఇచ్చే తాటిముంజలు శరీరంలో వేడిని తగ్గించడమే కాకుండా చక్కెర, ఖనిజాల ప్రమాణాలను సమతుల్యంగా ఉంచుతాయి. చౌటకూర్ మండలం నుంచి కల్లుగీత కార్మికులు ముంజలను తీసుకొచ్చి సంగారెడ్డి పాత బస్టాండ్ సమీపంలో గల వైకుంఠపురం వద్ద, కలెక్టరేట్ సమీపంలో విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు.

- సంగారెడ్డి రూరల్



నిరుపయోగంగా పశువుల హాస్టల్

- దాతల సహకారంతో స్థల సేకరణ
- ఈజీఎస్, సీఎస్ఆర్ రూ.2 కోట్ల నిధులతో నిర్మాణం
- సకల సౌకర్యాలతో ప్రారంభం
- ఏళ్లు గడుస్తున్నా వినియోగంలోకి రాని ఇబ్రహీంపూర్ పశువుల హాస్టల్



ఇబ్రహీంపూర్‌లోని పశువుల హాస్టల్ గేటు

నారాయణరావుపేట, మే 15: మనుషులకే కాదు.. మూగజీవాలకు సైతం హాస్టళ్లు ఏర్పాటు చేస్తే చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగకరంగా ఉంటుందనే లక్ష్యం నీరుగారిపోతుంది. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు దత్తత గ్రామమైన సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం ఇబ్రహీంపూర్‌లో రెండేళ్ల క్రితం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం(ఈజీఎస్), కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) నిధులతో నిర్మించిన పశువుల హాస్టల్ నిరుపయోగంగా మారింది. సిద్దిపేట నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో నారాయణరావుపేట మండలంలోని ఇబ్రహీంపూర్, జక్కాపూర్, గుర్రాలగొంది గ్రామాల్లో ఎమ్మెల్యే హరీశ్‌రావు కృషితో రూ.2 కోట్లతో ఒక్కో హాస్టల్లో 160 గేదెలు, ఆవులు ఉండే సామర్థ్యంతో పశువుల హాస్టల్స్ నిర్మించారు. ఇబ్రహీంపూర్ గ్రామంలో పశువుల హాస్టల్‌కు మొదట్లో స్థలం సేకరణ సమస్య ఏర్పడినప్పటికీ దాతల సహకారంతో స్థలం సమకూర్చుకుని రూ.2 కోట్లతో సకల సౌకర్యాలతో నిర్మాణం చేపట్టి రెండేళ్ల క్రితం పశువుల హాస్టల్‌ను ప్రారంభించారు. కానీ నాటి నుంచి నేటి వరకు వినియోగంలో రాకపోవడం, వాహనాల పార్కింగ్, మందుబాబులకు అడ్డాగా మారిందనే విమర్శలు వస్తున్నాయి. చిన్న, సన్నకారు రైతులకు, ఎస్సీ కార్పొరేషన్, మహిళా సంఘాల ద్వారా లబ్ధిదారులకు రెండేసి గేదెలు ఇప్పించాలనే లక్ష్యం ఆదిలోనే నీరుగారి పోయింది. పశువుల హాస్టల్ ప్రారంభించిన నాటి నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతోనే వృథాగా మారిందనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.



వృథాగా ఉన్న గ్రాస్ కట్టర్

సకల సౌకర్యాలతో..

ఇబ్రహీంపూర్‌లో వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమ అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఈజీఎస్ నుంచి రూ.1 కోటి, సీఎస్ఆర్ నుంచి రూ.1 కోటి నిధులతో సకల సౌకర్యాలతో పశువుల హాస్టల్ నిర్మించారు. సుమారు 160 ఆవులు, గేదెలు ఉండే సామర్థ్యంతో పది షెడ్లు, సెక్యూరిటీ సిబ్బంది గది, విజయ డైరీ పాల కేంద్రం, పశువులకు వైద్యసేవలు అందించేందుకు ప్రత్యేక ఫార్మసీ గది, డ్రైనేజీ వ్యవస్థ, సీసీ కెమెరాలు, రైతులకు విశ్రాంతి గది, పశువులకు నీటి కోసం ఓహెచ్ఆర్ ట్యాంకు, సోలార్ లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించారు. పశువుల హాస్టల్ ప్రారంభంలో గ్రామంలోని రైతులకు చెందిన పాడి పశువులను షెడ్లలో చేర్పించి, తాత్కాలిక సిబ్బందిని, నిమిత్త మాత్రంగానే మందులు, పశువుల దాణా వంటివి పశు సంవర్ధకశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. పూర్తిస్థాయిలో పశువుల హాస్టల్‌ను వినియోగంలోకి తీసుకొచ్చేందుకు గ్రామంలోని చిన్న, సన్నకారు రైతులకు, మహిళా సంఘాలకు స్త్రీ నిధి పథకంలో లేదా ఎస్సీ కార్పొరేషన్‌లో ఆవులు, గేదెలు సబ్సిడీపై ఇప్పించేందుకు ప్రణాళికలు తయారు చేశారు. ఏం జరిగిందో.. తెలియదు కానీ ఆదిలోనే గేదెలు, ఆవుల కొనుగోలుకు రుణాలు మంజూరు కాలేదు.

వృథాగా పోతున్న విలువైన సామగ్రి

ఇబ్రహీంపూర్ గ్రామంలో నిర్మించిన పశువుల హాస్టల్‌లో ఏర్పాటుచేసిన విలువైన సామగ్రి వినియోగంలో లేకపోవడంతో వృథాగా పడి ఉన్నది. పశువుల తాగునీటి కోసం ఉపయోగించే తొట్లు, సోలార్ విద్యుత్ లైటింగ్, విజయ డైరీ సామగ్రి, సీసీ కెమెరాలు, గడ్డి కోసే యంత్రం వంటి విలువైనవి పాడైపోతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని చిన్న, సన్నకారు రైతులకు పాడి పశువులను అందించి పశువుల హాస్టల్‌ను వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.



పశువుల హాస్టల్‌లోని షెడ్లు



పశువుల తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ట్యాంక్, పక్కనే సిబ్బంది క్వార్టర్స్



నిరుపయోగంగా సీసీ కెమెరాలు, ఎల్ఈడీ టీవీ, సౌండ్ సిస్టం

చెరువులో గుర్రపుడెక్క తొలగింపు షురూ



సంగారెడ్డిలోని వినాయక్‌సాగర్ చెరువులో గుర్రపుడెక్కను తొలగిస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

సంగారెడ్డి రూరల్, మే 15: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని వినాయక్‌సాగర్ చెరువులో ఎట్టకేలకు గుర్రపుడెక్కను మిషనరీ సహాయంతో తొలగింపును ప్రారంభించారు. 'చెరువును కమ్మేసిన గుర్రపుడెక్క' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి మత్స్యకారులు, రజకులు (ధోబీలు) గుర్రపు డెక్క చెరువులో పేరుకుపోవడంతో తాము ఉపాధి కోల్పోయామని తెలిపారు. స్పందించిన జగ్గారెడ్డి గుర్రపుడెక్కను తొలగించేందుకు హైదరాబాద్ నుంచి మిషనరీ తెప్పించి ఎంత ఖర్చయినా తిరిగి మళ్లీ రాకుండా పూర్తిగా తొలగించాలని చెప్పినట్టు మత్స్యకారులు తెలిపారు.

నెలన్నరైనా తెరుచుకోని ఈఎస్ఐ డిస్పెన్సరీ!

- అద్దె చెల్లించకపోవడంతో తాళం వేసిన యజమాని
- తీవ్ర అవస్థలు పడుతున్న రోగులు



మూతపడిన ఈఎస్ఐ డిస్పెన్సరీ ఆస్పత్రి ఎదుట సిబ్బంది(ఫైల్)

తూప్రాన్, మే 15: కార్మికులకు వైద్య సేవలు అందజేసేందుకు ఏర్పాటుచేసిన ఈఎస్ఐ డిస్పెన్సరీ నెలన్నర రోజులుగా మూతపడింది. అద్దె చెల్లించకపోవడంతో యజమానికి తాళం వేయగా, వైద్యసేవలు అందక రోగులు అవస్థలు పడుతున్నారు. మెదక్ జిల్లాలో కార్మికులకు వైద్యసేవలు అందజేసేందుకు ఈఎస్ఐ డిస్పెన్సరీని శివ్వంపేట మండలం శభాష్‌పల్లికి మంజూరుచేశారు. కొద్దిరోజులపాటు సమీపంలోని దొంతిలో నిర్వహించారు. భవనం, కార్మికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మూడు దశాబ్దాల క్రితం తూప్రాన్ మండల కేంద్రానికి మార్చారు. కొన్నేళ్లు తూప్రాన్ పట్టణంలో నిర్వహించగా, రావెల్లి పంచాయతీ పరిధి పోతరాజుపల్లి (ప్రస్తుతం తూప్రాన్ పట్టణ పరిధి)కి మార్చారు. దశాబ్దకాలంగా పోతరాజుపల్లిలోని గజ్వేల్ రోడ్డులో నిర్వహిస్తున్నారు. అద్దె భవనంలో కొనసాగుతున్న ఈఎస్ఐ డిస్పెన్సరీకి ఏడాదికాలంగా అద్దె చెల్లించకపోవడంతో ఏప్రిల్ 1న యజమాని ప్రతాప్‌రెడ్డి తాళం వేశారు. ఈఎస్ఐ డిస్పెన్సరీ తాళం వేసి నెలన్నర గడిచినా ఇప్పటికీ అద్దె చెల్లించలేదు. సిబ్బంది రోజు డిస్పెన్సరీ వద్దకు వచ్చేసి బయటే కూర్చొని సమయం కాగానే వెళ్లిపోతున్నారు. డిస్పెన్సరీ వద్దకు వస్తున్న రోగులు వైద్యం లేక.. మందుల్లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని డిస్పెన్సరీ తెరిపించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



తూప్రాన్ ఈఎస్ఐ డిస్పెన్సరీకి తాళం వేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. డిస్పెన్సరీ తెరుచుకోకపోవడంతో రోగులు వచ్చి వెళ్తున్నారు. ప్రభుత్వం అద్దె చెల్లించి ఈఎస్ఐ డిస్పెన్సరీని తెరిపించాలి. హైదరాబాద్‌కు వెళ్లలేక ప్రైవేటులోనే చికిత్సలు చేయించుకుంటున్నారు. అధికారులు స్పందించి వెంటనే అద్దె చెల్లించి, డిస్పెన్సరీని తెరిపించాలి.

- శ్రీనివాస్‌గౌడ్, టోల్‌గేట్ ఉద్యోగి, తూప్రాన్

నేటి నుంచి బోరంచ నల్లపోచమ్మ ఏడువారాల జాతర

మనూరు, మే 15: తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన బోరంచ నల్లపోచమ్మ ఏడువారాల జాతర నేటి నుంచి ప్రారంభకానున్నది. జాతరను పురస్కరించుకుని ఆలయాన్ని ముస్తాబు చేశారు. మంజీరానది ఒడ్డున వెలసిన బోరంచ నల్లపోచమ్మ ఆలయ ఉత్సవాలు ఎక్కడా లేనివిధంగా ఏడువారాల పాటు కొనసాగుతాయి. 16న ప్రారంభమయ్యే ఉత్సవాలు జూన్ 17న ముగుస్తాయి. ఈ జాతరకు నారాయణఖేడ్ పరిసర ప్రాంతాలతో పాటు కర్ణాటకలోని బీదర్, మహారాష్ట్ర, హైదరాబాద్, రంగారెడ్డి, తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా, మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు దేవాదాయ శాఖ ఈవో మోహన్‌రెడ్డి తెలిపారు.

18 నుంచి లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఉత్సవాలు

నారాయణఖేడ్, మే 15: మండల పరిధిలోని లింగాపూర్‌లో ఈనెల 18 నుంచి 22 వరకు లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు. 18న భవానీమాతకు బోనాల ఊరేగింపు, రాజహోమం, లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం, బండ్ల ప్రదర్శన, నల్లపోచమ్మ వీధి నాటకం మొదటి భాగం, 19న లాజాహోమం, పాచి బండ్ల ప్రదర్శన, 20న లాజాహోమం, రథోత్సవం, వీధి నాటకం రెండో భాగం ప్రదర్శన, 21న పూర్ణాహుతి, పల్లకీసేవ, నగర ప్రదర్శన, 22న కుస్తీ పోటీలు, వీధి నాటకం చివరి భాగం ప్రదర్శన ఉంటుందని తెలిపారు.



మనూరు మండలం బోరంచలోని అమ్మవారి ఆలయం



నారాయణఖేడ్: లింగాపూర్‌లోని లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయం

ఘనంగా ఉత్సవమూర్తుల శోభాయాత్ర

కొండాపూర్, మే 15: మండలంలోని లక్ష్మీనారాయణస్వామి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు వైకుంఠపురం ప్రధాన అర్చకుడు కందాడై వరదాచార్యుల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సంగారెడ్డి వైకుంఠపురం వేంకటేశ్వరాలయం నుంచి రథంపై ఉత్సవమూర్తుల శోభాయాత్ర కనులపండువగా కొనసాగింది. ఈ యాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీరప్పస్వామి జాతర

ఐదురోజుల నుంచి కొనసాగుతున్న గ్రామదేవతల జాతరలో భాగంగా బుధవారం బీరప్పస్వామికి మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు తీశారు. బోనాల ఊరేగింపు అనంతరం బీరప్పస్వామి కల్యాణాన్ని జరిపించారు. ఈ జాతరలో కాంగ్రెస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు నిర్మలాజగ్గారెడ్డి, ఎంపీపీ మనోజ్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు వై.ప్రభు, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, డాక్టర్ శ్రీహరి, గొల్లకురుమలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

నేషనల్ హ్యాండ్లూమ్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

● చేనేత జౌళి శాఖ జేడీ విజయలక్ష్మి

సంగారెడ్డి రూరల్, మే 15: కేంద్ర ప్రభుత్వం ప్రకటించే సంత్ కబీర్, నేషనల్ హ్యాండ్లూమ్ 2024-25 సంవత్సరానికిగాను నేషనల్ అవార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు చేనేత జౌళి శాఖ జేడీ విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత రంగంలో విశిష్ట ప్రతిభ కలిగి, డిజైన్ల నైపుణ్యం కనబరిచిన ఆ రంగంలో సేవలందించిన చేనేత కళాకారులకు ఈ అవార్డులు ప్రదానం చేయనున్నారని ఆమె వెల్లడించారు. అర్హత, ఆసక్తి గల వారు ఈ నెల 25వ తేదీలోపు సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అదేవిధంగా హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్సులకు కూడా ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు. పదవ తరగతి ఉత్తీర్ణులై 16 జూలై 2024 నాటికి జనరల్ కేటగిరీలో 15 నుంచి 23 ఏళ్లు, ఎస్సీ ఎస్టీ కేటగిరీలో 15 నుంచి 25 ఏళ్లు నిండినవారు అర్హులన్నారు. ఆసక్తి, అర్హత గల విద్యార్థులు జూన్ 10వ తేదీలోగా దరఖాస్తులను జిల్లా కేంద్రం సంగారెడ్డిలోని చేనేత, జౌళి శాఖ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఆమె సూచించారు. పూర్తి సమాచారం కోసం 7702096848 నంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.

జాతీయస్థాయి శిక్షణకు మీర్జా సఫూరా



విద్యార్థిని మీర్జా సఫూరా

సిద్దిపేట క్రైం, మే 15: కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ఎన్‌పీఈ-2020లో భాగంగా ప్రేరణ కార్యక్రమాన్ని ప్రారంభించి దేశంలోని అన్ని జిల్లాల నుంచి జిల్లాకు ఇద్దరు చొప్పున (ఒక అమ్మాయి, ఒక అబ్బాయి) ఎంపికచేసి గుజరాత్ రాష్ట్రంలోని వాద్‌నగర్‌లో వారంరోజులపాటు అనుభవ పూర్వక అభ్యాసన విధానం ద్వారా శిక్షణ అందించనున్నారు. అందుకుగానూ జిల్లాస్థాయి ఎంపిక పోటీలను జిల్లా నోడల్ పాఠశాలగా ఉన్న జవహర్ నవోదయ పాఠశాల వర్గల్‌లో గతనెల 8న నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రభుత్వ, జిల్లా పరిషత్, ప్రైవేట్, మోడల్ స్కూల్స్, కేజీబీవీలతో పాటుగా అన్నిరకాల రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి 9 నుంచి 12వ తరగతి చదివే విద్యార్థులు పాఠశాల నుంచి ఇద్దరు చొప్పున పాల్గొన్నారు. విభిన్న అంశాలలో, రెండెంచలలో పరీక్ష నిర్వహించగా.. బక్రిచెప్యాలలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని మీర్జా సఫూర ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు డి.నాగేందర్‌రెడ్డి, గైడ్ టీచర్ పూర్ణచందర్ రావు తెలియజేశారు. సఫూరాను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు అభినందించారు.

బీసీ స్టడీ సర్కిల్లో గ్రూప్-1 ప్రిలిమ్స్ గ్రాండ్ టెస్ట్‌లు

సిద్దిపేట క్రైం, మే 15: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న బీసీ స్టడీ సర్కిల్లో గ్రూప్-1 (ప్రిలిమ్స్) ఎగ్జామినేషన్ 2024 ఆఫ్‌లైన్‌లో గ్రాండ్ టెస్టులను సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్లో నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ డాక్టర్ పి.కృష్ణ దయాసాగర్ బుధవారం ఒక ప్రకటనలు తెలిపారు. టీఎస్‌పీఎస్ గ్రూప్-1 అభ్యర్థులకు ఈనెల 18, 20, 22, 25, 27, 29, 31, జూన్ 1వ తేదీల్లో ఆఫ్‌లైన్ పద్ధతిలో గ్రాండ్ టెస్టులు సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్లో నిర్వహిస్తామని తెలిపారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ అభ్యర్థులకు ఆఫ్‌లైన్ ద్వారా గ్రాండ్ టెస్టులను హైదరాబాద్‌లోని సైదాబాద్ బీసీ స్టడీ సర్కిల్లో ఈ నెల 23, 26, 28, 30, జూన్‌లో 2, 4, 6, 8, 10, 12వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ గ్రాండ్ టెస్టులకు హాజరుకావడానికి అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని, మరింత సమాచారం కోసం 9966673095, 08457-224941 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

చెక్‌డ్యాంకు జలకళ



నల్లవాగుపై నిర్మించిన చెక్‌డ్యాం నీటి నిల్వతో కళకళలాడుతున్న దృశ్యం

కల్హేర్, మే 15: నడి వేసవిలో నీటి నిల్వతో నూతనంగా నిర్మించిన చెక్‌డ్యాంకు జలకళ రావడంతో ఆ ప్రాంత రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో కల్హేర్ సమీపంలోని నల్లవాగుపై కోటి రూపాయలతో నిర్మించిన ఈ చెక్‌డ్యాం నిర్మాణం పూర్తయింది. ఫలితంగా ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు గణనీయంగా అభివృద్ధి చెందే అవకాశం ఉండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన



ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఝరాసంగం, మే 15: మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో బుధవారం ఆయిల్‌పామ్ సాగుపై జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సోమేశ్వర్‌రావు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ మొక్కలను ఒక్కసారి సాగు వేసుకుంటే 4 ఏళ్ల నుంచి 25 ఏళ్ల వరకు స్థిరమైన ఆదాయం వస్తుందన్నారు. ఆయిల్‌పామ్ పంటను సాగుచేసే రైతులకు 4 ఏళ్లపాటు సబ్సిడీపై మొక్కలు, డ్రిప్, ఇతర ఖర్చులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి స్పందన, రైతులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ఒకరికి రెండేళ్ల జైలు

చేగుంట, మే 15: హత్యాయత్నం కేసులో ఒకరికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధిస్తూ మెదక్ అడిషనల్ డిస్ట్రిక్ న్యాయాధికారి జితేందర్ తీర్పును వెలువరించారని ఎస్ఐ బాలరాజ్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన మర్రికింది నగేష్ తన భార్య శ్యామలపై 2023 ఆగస్టులో కత్తితో దాడిచేయగా.. తీవ్రగాయాలయ్యాయి. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు బుధవారం కోర్టులో నగేష్‌ను హాజరుపర్చగా.. మెదక్ అడిషనల్ డిస్ట్రిక్ న్యాయాధికారి జితేందర్ శిక్ష విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మెదక్ అర్బన్, మే 15: గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పిల్లికొటాల్ సమీపంలోని ఓ వెంచర్ పక్క ఉన్న పొలంలో కుళ్లిపోయిన స్థితిలో పుర్రెతేలి మృతదేహం ఉన్నది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. మృతుడి వయస్సు దాదాపు 45 నుంచి 65 ఏళ్ల మధ్యలో ఉంటుంది. ఒంటిపై బ్లూ కలర్ షర్టు, బ్లాక్ చెక్స్ ప్యాంట్, వైట్ బనియన్ ధరించి, తెల్ల గడ్డంతో ఉన్నాడు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. వివరాలు తెలిసిన వారు పట్టణ పోలీసులను సంప్రదించాలని కోరారు.

5 వరకు పాఠశాలల్లో పనులను పూర్తి చేయాలి

● మెదక్ జిల్లా విద్యాధికారి రాధాకిషన్



సదాశివపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న డీఈవో రాధాకిషన్

కౌడిపల్లి, మే 15: మండలంలోని యూపీఎస్ సదాశివపల్లి, బురుగడ్డ ఎంపీపీఎస్‌లలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను జిల్లా విద్యాధికారి రాధాకిషన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో మొత్తం 38 పాఠశాలలకు గాను జూన్ 5వరకు తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, విద్యుత్‌తో పాటు ఇతర మరమ్మతుల నిమిత్తం 25 శాతం డబ్బులు అడ్వాన్సుగా పాఠశాలల ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూన్ 5లోగా పనులు చేయాలని సూచించారు. ఆయన వెంట ఏఎంలో సుదర్శనమూర్తి, ఏఎస్‌వో నవీన్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదగిరి, మాజీ సర్పంచ్‌లు నర్సింగరావు, బోయిని వీరయ్య, పాఠశాల కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, ఎంఐసీ ఆంజనేయులు ఉన్నారు.

రెమ్యూనరేషన్ ఇవ్వమంటే లాఠీచార్జ్ చేస్తారా?

- ఆర్డీవో, సీఐ, ఎస్ఐలపై చర్యలు తీసుకోవాలి
- టీచర్లపై సస్పెన్షన్ ఎత్తి వేయాలి
- డీఆర్‌వోకు ఉపాధ్యాయ సంఘాల వినతి



డీఆర్‌వో పద్మజారాణికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

సంగారెడ్డి అర్బన్/సంగారెడ్డి రూరల్, మే 15: నారాయణఖేడ్‌లో ఎన్నికల విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు ఒకే విధమైన రెమ్యూనరేషన్ ఇవ్వమంటే లాఠీచార్జ్ చేస్తారా అని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రశ్నించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బుధవారం కలెక్టరేట్‌లో డీఆర్‌వో పద్మజారాణికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్టీయూ అధ్యక్షుడు సాబేర్‌అలీ, పీఆర్‌టీయూ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఇతర జిల్లాల్లో మాదిరిగా ఇక్కడ కూడా రెమ్యూనరేషన్ చెల్లించాలని కోరినందుకు ఉపాధ్యాయులపై అమానుషంగా లాఠీచార్జి చేయడం హేయమైన చర్యేనన్నారు. ఉపాధ్యాయులపై లాఠీచార్జి చేయించిన ఆర్డీవో, సీఐ, ఎస్ఐలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సస్పెండ్ చేసిన ఉపాధ్యాయులను తిరిగి విధుల్లో తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి సాయిలు, ఉపాధ్యాయల సంఘాల నాయకులు జ్ఞానమంజరి, శ్రీనివాస్, సాబేర్ అలీ, లక్ష్మణ్, రాంచందర్, సుభాన్‌సింగ్, దుర్గయ్య, లక్ష్మయ్య, శ్రీనివాస్‌రావు, సోమశేఖర్, పుండరీకం, ప్రభాకర్, సంతోష్‌కుమార్, కిషన్, గోపాల్, దుర్గయ్య, నరేందర్, యాదయ్య, శ్రీనివాస్, సాయిలు, మొగులయ్య, నాగేశ్వర్, నాగభూషణం తదితరులు ఉన్నారు.

లాఠీచార్జీ అమానుషం



చేగుంటలో మాట్లాడుతున్న తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్

చేగుంట: ఎన్నికల సిబ్బందిపై లాఠీచార్జి చేయడం అమానుషం అని తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ పేర్కొన్నారు. చేగుంటలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని ఎన్నికల సిబ్బంది అడిగినందుకు నారాయణఖేడ్‌లో లాఠీచార్జి చేయడం దారుణమన్నారు. ఈ దాడికి కారణమైన అధికారులపై రాష్ట్ర ఎన్నికల సంఘం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటువంటి పొరపాట్లు భవిష్యత్తులో మళ్లీ జరగకుండా చూడాలని, ఎన్నికల సిబ్బందికి ఎన్నికల డ్యూటీ సర్టిఫికెట్ ఇవ్వాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. సమావేశంలో తపస్ సభ్యులు సురేందర్, రావుల వెంకటేష్, సంతోష్ కుమార్, ప్రవీణ్, పట్లూరి యాదగిరి పాల్గొన్నారు.

ప్రమాదకరంగా వంతెనలు

● విరిగిన రక్షణ దిమ్మెలు ● పట్టించుకోని అధికారులు



వెల్దుర్తి మండలంలోని మేల్లూరు-కొప్పులపల్లి రోడ్డుపై రక్షణ దిమ్మెలు లేకుండా ప్రమాదకరంగా ఉన్న వంతెన

వెల్దుర్తి, మే 15: మండలంలోని పలు గ్రామాల్లో వాగులు, కాల్వలపై నిర్మించిన వంతెనలు, కల్వర్టులు ప్రమాదకరంగా మారాయి. ఏళ్ల క్రితం నిర్మించిన వంతెనలకు ఇరువైపులా ఉన్న రక్షణ దిమ్మెలు విరిగిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిధిలోని మేల్లూరు నుంచి కొప్పులపల్లి, మంగళపర్తి గ్రామం నుంచి మనేపల్లి వెళ్లే మార్గాల్లోని వంతెలు ధ్వంసమయ్యాయి. ఈ వంతెనల పైనుంచే వందలాది మంది ప్రజలు నిత్యం రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఏమాత్రం ఆదమరిచినా వాగులోకి పడిపోవడం ఖాయం. వంతెనలకు రక్షణ దిమ్మెలను ఏర్పాటు చేయడంలో అధికారులు పట్టించుకోవడం లేదని వాహనాదారులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. వెల్దుర్తి నుంచి తూప్రాన్ వెళ్లే ప్రధాన రహదారిపై గంగమ్మ గుడి సమీపంలో గుంత ఏర్పడింది. దీంతో అటుగా వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారులు, వంతెనల మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు.

కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలి



గ్రంథాలయంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

నారాయణఖేడ్, మే 15: కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని, అందుకోసం లైబ్రేరీలో నిరుద్యోగులకు అవసరమైన సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. బుధవారం నారాయణఖేడ్‌లోని గ్రంథాలయంలో రీడర్స్ రూంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నారాయణఖేడ్ ప్రాంతంలోని నిరుద్యోగులు కష్టపడి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. లైబ్రేరీలో చదువుకోవడానికి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తన జన్మదిన వేడుకల సందర్భంగా భారీ ఎత్తున తరలి వచ్చి తనకు ఆశీస్సులు అందించిన ప్రజలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ లలిత, మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్, మాజీ ఎంపీటీసీ ముంతాజ్, పండరిరెడ్డి, సేవాలాల్ సంఘం రాష్ట్ర నాయకులు రమేష్‌చౌహాన్, శంకర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జిన్నారం, మే 15: విద్యుత్ సబ్‌స్టేషన్, లైన్లలో మరమ్మతుల కారణంగా ఉమ్మడి జిన్నారం మండలంలో ఈ నెల 16న విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గుమ్మడిదల 132/23కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ శ్రీకాంత్, ఏఈ రాజులు తెలిపారు. గడ్డపోతారం, బొంతపల్లి, కానుకుంట, ఎయిర్ ఫోర్స్ అకాడమి, జిన్నారం, ప్రకృతి నివాస్, నల్లవల్లి సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని వారు తెలిపారు.

గోవాలో గుండెపోటుతో మనోహరాబాద్‌వాసి మృతి

మనోహరాబాద్, మే 15: మండలంలోని పోతారం గ్రామానికి చెందిన వ్యక్తి గుండెపోటుతో గోవా రాష్ట్రంలో గురువారం ఉదయం మృతిచెందాడు. పోతారం గ్రామానికి చెందిన మస్కూరి కృష్ణ(45) వారం రోజుల క్రితం స్నేహితులతో కలసి గోవాకు వెళ్లాడు. గురువారం ఉదయం 5 గంటల సమయంలో గుండెపోటు వచ్చి మృతిచెందినట్లు స్నేహితులు తెలిపారు. మృతుడికి భార్య మాధవి, కూతురు, కూమారుడు ఉన్నారు. మృతదేహన్ని గురువారం సాయత్రం వరకు విమానంలో స్వగ్రామానికి తీసుకువస్తామని కుటుంబీకులు తెలిపారు.

సొంత ఖర్చుతో మూడు తాగునీటి బోర్ల ఏర్పాటు

కోహీర్, మే 15: మండలంలోని సజ్జాపూర్‌లో తాగునీటి సమస్యను తీర్చేందుకు గ్రామానికి చెందిన ప్రసాద్‌రెడ్డి తన సొంత డబ్బులతో మూడు బోర్లను తవ్వించారు. గ్రామంలోని ఎస్సీ, బీసీ, మైనార్టీ కాలనీల్లో తాగునీటి ఇబ్బంది ఉండకూడదన్న లక్ష్యంతో ఆయా కాలనీలలో బుధవారం బోర్లను తవ్వించారు. ఆయనను మాజీ సర్పంచ్ అడివిరెడ్డి, గ్రామస్థులు అభినందించారు.

చిన్నచెల్మెడ అంగన్‌వాడీ సెంటర్‌కు సామగ్రి అందజేత

మునిపల్లి, మే 16: మండలంలోని బుదేరా ఎస్‌బీఐ బ్రాంచీ మేనేజర్ సురేష్ ఆధ్వర్యంలో బుధవారం చిన్నచెల్మెడ అంగన్‌వాడీ సెంటర్‌కు ఎల్‌ఈడీ టీవీ, వాటర్ పంప్, కుర్చీలు, ప్లేట్లు, ఆట వస్తువులతో పాటు అంగన్‌వాడీ భవనానికి బొమ్మలతో కూడిన పెయింటింగ్‌ను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్, అంగన్‌వాడీ టీచర్ మీనాక్షి, స్థానిక నాయకుడు మొగులయ్య పాల్గొన్నారు.

శిక్షణా శిబిరం ముగింపు ఉత్సవం

సిద్దిపేట టౌన్, మే 15: పట్టణంలోని విపంచి కళానిలయంలో సిద్దిపేట వ్యాస మహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణాశిబిరం ముగింపు ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరింపజేశాయి. సినీనటుడు సంపూర్ణేశ్ బాబు పాల్గొని, మాట్లాడారు.

ఉపాధి హామీ కూలీ డబ్బులు చెల్లించండి



ఝరాసంగంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మొరపెట్టుకుంటున్న ఉపాధి హామీ కూలీలు

ఝరాసంగం, మే 15: ఉపాధి హామీ పథకంలో కూలీ పని చేసినప్పటికీ సకాలంలో డబ్బులు రావడం లేదని బుధవారం ఝరాసంగంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండల పరిధిలోని ఏడాకులపల్లి గ్రామానికి చెందిన కూలీలు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన సుమారు 200 మంది ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్నట్లు తెలిపారు. కూలీ డబ్బులు చెల్లించాలని పోస్ట్‌మ్యాన్‌కు, ఫీల్డ్ అసిస్టెంట్‌కు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. పోస్ట్‌మ్యాన్ తమ పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. పోస్‌మ్యాన్ నిర్లక్ష్యంతోనే తమకు డబ్బులు అందడం లేదన్నారు. టెక్నికల్ అసిస్టెంట్ శ్యామయ్య వారికి నచ్చజెప్పడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి కూలీ డబ్బులు సకాలంలో చెలించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

18న వాసవీ మాత జయంతి

సంగారెడ్డి రూరల్, మే 15: వాసవీ మాత జయంతిని ఈ నెల 18న నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ తోపాజి అనంతకిషన్ తెలిపారు. సంగారెడ్డి పట్టణ శివారులోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జయంతి సందర్భంగా 18న ఉదయం 9గంటలకు స్థానిక ఐబీ నుంచి వాసవీ మాత ఆలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అమ్మవారికి విశేష పూజ చేయనున్నట్టు వెల్లడించారు. మహిళలచే సామూహిక కుంకుమార్చనలు, లలిత సహస్ర పారాయణ పఠనం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ కార్యదర్శి రాజు, కార్యనిర్వాహక కార్యదర్శి విద్యాసాగర్, ఆర్య వైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు రాధాకిషన్, అధ్యక్షుడు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కాశీలో సిద్దిపేట కళాకారుల ప్రదర్శన

సిద్దిపేట టౌన్, మే 15: ప్రముఖ పుణ్యక్షేత్రం కాశీలోని అస్సి ఘాట్ వద్ద సిద్దిపేట హిమగిరి డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన నృత్య ప్రదర్శన చూపరులను మంత్రముగ్ధులను చేసింది. అష్టాదశ శక్తి పీఠంలో ఒక్కటైన కాశీ విశాలాక్షి ఆలయంలో నాట్య కళాకారులు గజ్జె పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. నాట్య గురువు సుజనాయాదవ్ నేతృత్వంలో నిర్వహించి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. నాట్య గురువు సుజనా యాదవ్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించిన ఆంధ్రప్రదేశ్ సకల వృత్తి కళాకారుల సంక్షేమసంఘం అధ్యక్షుడు పెద్దిపోగు ఆనంద్‌కు అభినందనలు తెలిపారు. యూనియన్ బ్యాంకు అధికారి వికాస్, సునీత దంపతుల కుమార్తె అవని చేసిన భరతనాట్యం అందరినీ ఆకట్టుకుందని చెప్పారు. తల్లిదండ్రులందరూ తమ కుమార్తెలను మంచి భవిష్యత్తు కోసం వారి అభిరుచులను కొనసాగించేలా ప్రోత్సహించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు మెమొంటో, ప్రశంసాపత్రాలను అందజేశారు.

బస్టాండ్లు ఉన్నా.. బస్సులు రావు

● ఇబ్బందులు పడుతున్న వెల్దుర్తి మండల ప్రజలు



వెల్దుర్తి మండలంలోని ఉప్పులింగాపూర్ బస్టాండ్‌లో రైతులకు అద్దెకు ఇచ్చే టార్పాలిన్లు పెట్టిన దృశ్యం

వెల్దుర్తి, మే 15: వెల్దుర్తితో పాటు మండలంలోని దామరంచ, కుకునూర్, మన్నెవారి జలాల్‌పూర్, ధర్మారం, మంగళపర్తి, ఎదులపల్లి, శెట్టిపల్లి, రామాయిపల్లి, ఉప్పులింగాపూర్‌లలో ప్రయాణ ప్రాంగణాలు ఉన్నాయి. అందులో మంగళపర్తి, కుకునూర్, మన్నెవారి జలాల్‌పూర్, ఎదులపల్లి, ధర్మారం తప్ప మిగతా బస్టాండ్‌లు మొత్తం అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. వెల్దుర్తిలో 15సంవత్సరాల క్రితం రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్‌కు బస్సులు రాకపోవడంతో ఫలితం లేకుండా పోయింది. దీంతో దూరప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. బస్సుల రాకపోకలు పరిశీలించేందుకు ఆర్టీసీ అధికారులు ఎవరినీ నియమించలేదు. అంతేకాకుండా బస్టాండులో ఎలాంటి వసతులు లేకపోవడంతో ధాన్యం ఆరబోతకు ప్రజలు వినియోగించుకుంటున్నారు. కంట్రోలర్ కోసం ఏర్పాటు చేసిన రెండు గదులు ఎల్లప్పుడు తాళంతో దర్శనమిస్తున్నాయి. గతంలో వెల్దుర్తి నుంచి హైదరాబాద్‌కు, తూప్రాన్, మెదక్, నర్సాపూర్ మండల కేంద్రాలకు బస్సులు నడిపేవారు. ప్రస్తుతం వెల్దుర్తికి బస్సులు రావడం లేదు. దీంతో ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు.

నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందించాలి

● రాయికోడ్ ఏడీఏ సత్యనారాయణ



ఫర్టిలైజర్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ సత్యనారాయణ

రాయికోడ్, మే 15: వర్షాకాల సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలని రాయికోడ్ ఏడీఏ సత్యనారాయణ సూచించారు. బుధవారం మండల కేంద్రమైన రాయికోడ్‌లోని రైతువేదికలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఫర్టిలైజర్ డీలర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు కొనుగోలు చేసినప్పుడు రైతులకు బిల్లులు విధిగా అందించాలని సూచించారు. షాపులలో విధిగా స్టాక్ బోర్డులు, లైసెన్సులను ప్రదర్శించాలని, సక్రమంగా రిజిస్టర్‌ను నిర్వహించాలని సూచించారు. రైతులు ఎరువులను కొనుగోలు చేసేటప్పుడు విధిగా ఆధార్ కార్డును చూపించాలని చెప్పారు. అలా అందిస్తేనే సబ్సిడీ వస్తుందని రైతులకు అవగాహన కల్పించాలని డీలర్లకు సూచించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి అవినాష్‌వర్మ, డీలర్లు ఆర్.కృష్ణరామ్, కిషన్‌రావు, గంపచంద్రశేఖర్, రాజశేఖర్‌గౌడ్, సిరాజ్, విష్ణువర్ధన్‌రెడ్డి, సుధాకర్, రాజు, శేఖర్‌పటేల్, జనార్ధన్, రాము, శివ, ఒగ్గు విఠల్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏడీఏను డీలర్లు ఘనంగా సన్మానించారు.

అకాల వర్షంతో తడిసిన ధాన్యం

● ఆందోళనలో అన్నదాతలు



నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి వద్ద వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

నారాయణఖేడ్, మే 15 : నారాయణఖేడ్ ప్రాంతంలో బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. తుర్కపల్లి, చాంద్‌ఖాన్‌పల్లి, లింగాపూర్, గంగాపూర్, సంజీవన్‌రావుపేట్, మాద్వార్, నమ్లీమేంట్, హన్మంత్‌రావుపేట్, తదితర కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి సిద్ధంగా ఉంచిన ధాన్యం కుప్పలు, బస్తాలు తడిసిపోవడానికి తోడు కొన్ని చోట్ల ధాన్యం మొలకెత్తింది. బుధవారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉండడంతో మళ్లీ వర్షం ఎప్పుడు కురుస్తుందోనని రైతులకు గుబులు పట్టుకున్నది. కొన్నిచోట్ల రైస్ మిల్లర్లు తడిసిన ధాన్యం కొనుగోలు చేయమని, మరికొన్ని చోట్ల లారీలు ఉంటే సంచులు లేకపోవడం తదితర కారణాలతో కొనుగోళ్లు నత్తనడకగా సాగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి వెంటనే మిల్లులకు తరలించాలని రైతులు కోరుతున్నారు. కాగా నారాయణఖేడ్‌లో బుధవారం 18 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, కల్హేర్‌లో 18 మి.మీ. మనూరులో 7.2 మి.మీ., నాగల్‌గిద్దలో 25.6 మి.మీ., కంగ్టిలో 25.6 మి.మీ.లు, సిర్గాపూర్‌లో 36.2 మి.మీ.ల వర్షపాతం నమోదైంది.

అధిక లోడు, అతివేగంతో కంకర టిప్పర్ల ప్రయాణం

● ప్రమాదాలు జరిగినా పట్టించుకోని అధికారులు



గుండ్లమాచునూర్‌లో అధిక లోడుతో వెళ్తున్న టిప్పర్

హత్నూర, మే 15: కంకర క్రషర్ నుంచి వచ్చిపోయే టిప్పర్లతో నిత్యం ప్రజలు నరకయాతన పడుతున్నారు. అధికలోడు, అతివేగంతో ప్రయాణిస్తున్న వాహనాలతో ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి. హత్నూర మండలం గుండ్లమాచునూర్ గ్రామానికి సమీపంలో గల జీవీఆర్ కంకర క్రషర్ నుంచి నిత్యం టిప్పర్లు భారీ సంఖ్యలో రెడ్డిపాలె, గుండ్లమాచునూర్ గ్రామాల మీదుగా రాకపోకలు కొనసాగిస్తాయి. కంకర, రోబో సాండ్ వంటివి టిప్పర్లలో పరిమితికి మించి లోడ్ చేసి తీసుకెళ్తుండడంతో ప్రధాన రోడ్లపై పడిపోతున్నది. కొన్ని రోజుల క్రితం గుండ్లమాచనూర్ గ్రామంలో గ్రామస్థులు వాహనాలను అడ్డుకొని నిరసన వ్యక్తం చేసినా క్రషర్ యాజమాన్యం పట్టించుకోలేదు. కొన్ని రోజుల క్రితం గుండ్లమాచునూర్ చెందిన మొండి కృష్ణ ద్విచక్ర వాహనంపై చింతలచెర్వు వైపు వెళ్తుండగా జీవీఆర్ కంకర క్రషర్‌కు సమీపంలో క్రషర్ నుంచి వచ్చిన టిప్పర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే చెందాడు. కంకర క్రషర్‌కు కిలోమీటరు దూరంలోనే మోడల్ స్కూల్ ఉన్నది. నిత్యం సుమారు 800మంది విద్యార్థులు ఆయా గ్రామాల నుంచి వచ్చి పోతుంటారు. అతివేగంగా వచ్చే టిప్పర్లతో ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భయాందోళన చెందుతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన రవాణా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.

రిటైర్డ్ జిల్లా సంక్షేమ అధికారికి సన్మానం



ఉద్యోగ విరమణ పొందిన సిద్దిపేట జిల్లా సంక్షేమ అధికారి సావిత్రిని సన్మానిస్తున్న అధికారులు

సిద్దిపేట అగ్రికల్చర్ మే 15: జిల్లా సంక్షేమ అధికారిగా ఏప్రిల్ 30న ఉద్యోగ విరమణ పొందిన సావిత్రిని బుధవారం సిద్దిపేట కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. జిల్లా అదనపు కలెక్టర్లు గరిమాఅగ్రవాల్, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధికారులతో కలిసి సావిత్రిని సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ.. డీడబ్ల్యూవోగా సావిత్రి నిబద్ధతతో పనిచేసి అందరి మన్ననలు పొందారని కొనియాడారు. తన జీవితంలో అధికభాగం ఆసిఫాబాద్, ములుగు, ఖమ్మం లాంటి ఆదివాసీ జిల్లాల్లో పని చేసి పేద ప్రజలకు సేవలందించారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం సావిత్రి మాట్లాడుతూ.. జిల్లాలో పనిచేయడం సంతోషంగా ఉన్నదన్నారు.

సకాలంలో ధాన్యం కొనుగోలు చేయాలి

- చిట్కుల్ రైతుల డిమాండ్
- రహదారిపై బైఠాయించి ఆందోళన



చిట్కుల్ ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేస్తున్న రైతులు, నిలిచిపోయిన వాహనాలు

చిలప్‌చెడ్, మే 15: యాసంగిలో పండించిన వరిధాన్యం సకాలంలో కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. మండలంలోని చిట్కుల్ ప్రధాన రహదారిపై బుధవారం బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయడం లేదన్నారు. లారీలు రాక ధాన్యం బస్తాలు కొనుగోలు కేంద్రాల్లో పేరుకు పోయాయని, వర్షాలు కురుస్తుండడంతో ధాన్యం నల్లగా మారుతుందని రైతులు వాపోయారు. మెదక్-జోగిపేట రహదారిపై గంటసేపు ధర్నా చేయడంతో వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి రైతులకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు.

మిల్లులకు ధాన్యాన్ని తరలించాలి



టేక్మాల్ తహసీల్దార్‌తో మాట్లాడుతున్న రైతులు

టేక్మాల్: మండల కేంద్రమైన టేక్రామల్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం నుంచి వరి ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించాలని రైతులు బుధవారం తహసీల్దార్ కృష్ణను కోరారు. తూకం వేసిన వరి ధాన్యన్ని తరలించడంలో నిర్వాహకులు అలసత్వం వహిస్తున్నారని, అడిగితే లారీల కొరత ఉన్నదని చెబుతున్నారని పేర్కొన్నారు. వేరే సెంటర్లకు లారీలు వస్తున్నాయని టేక్మాల్‌కు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. వర్ష సూచనలు కనిపిస్తుండడంతో వడ్లు తడుస్తాయని భయంగా ఉన్నదని పేర్కొన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి లారీలు వచ్చే విధంగా చూస్తానని తహసీల్దార్ హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు.

కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్



దండుపల్లిలో నిర్వాహకులతో మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి

మనోహరాబాద్: ఆంధ్రజ్యోతిలో బుధవారం ప్రచురితమైన 'ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, పడిగాపులు కాస్తున్న రైతులు' కథనానికి తహసీల్దార్ స్పందించారు. బుధవారం తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి దండుపల్లి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. లారీల కొరత ఉన్నదని, ఒకసారి మిల్లుకు లారీలు ఐదురోజులైనా రావడం లేదని రైతులు తెలిపారు. అనంతరం కేంద్రం నిర్వాహకులతో తహసీల్దార్ మాట్లాడి, ఇబ్బందులు తెలుసుకున్నారు. మండలంలో ఆరు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. రైసుమిల్లుల వద్ద ధాన్యం లోడ్ ఖాళీ కాకపోవడంతో లారీల కొరత ఉన్నదని తెలిపారు. ఉన్నతాధికారులతో మాట్లాడి మిల్లుల వద్ద ధాన్యం వెంటనే ఖాళీ చేసేలా చూస్తామని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT SANGAREDDY

O.S.NO.54OF 2024

Between :

Kamini Yadagiri & others. ... Plaintiffs.

AND

1.The Tahasildar, Ramachandrapuram Mandal,
2.All Concerned. ... Defendants

To,
To whomsoever all other concern

NOTICE

Whereas the plaintiffs filed the above suit for declaration of legal heirs of K. Chandramaniagainst Tahsildar&to whomsoever concern. The case is posted on 27-06-2024for appearance if any persons are having claim or objections they can appear before the said court on the said date at 10.30 a.m. If you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.

// BY ORDER OF THE COURT //
P. RAVI,
Advocate,
Sangareddy.